# గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు



2 లో..

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

-జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:* శనివారం సాయంత్రం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న బందోబస్తు అధికారులతో సిబ్బందితో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు.


# ఆదిలాబాద్ వార్త



అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

ఆదివారం 11, జూన్ 2023 8 పేజీలు




## ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

వివరాలు 3 లో..

-ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త* ప్రజలకు సుపరి పాలన అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మంచిర్యాల శాసన సభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, నస్పూర్ మున్సి పల్ చైర్మన్ ప్రభాకర్ తో కలిసి హాజరయ్యారు.

2 లో..

## మహాత్మాగాంధీ కన్న కలలను సాకారం చేసుకున్నాం

2 లో..

మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి



*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రోజు స్థానిక దివ్యాగార్డెన్‌లో తెలంగాణ సుపరిపాలన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యేలు రేఖాశ్యామ్ నాయక్, విఠల్‌రెడ్డి, డిఎఫ్‌వో హిరామత్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్దిస్తేనే ప్రజలకు చక్కటి పాలన అందిస్తామని 2001లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మదిలో ఒక దృఢసంకల్పం ఏర్పర్చుకుని రాష్ట్రం సిద్దించిన తర్వాత అందరి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాల పునర్విభజనతో సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ అత్యంత పారదర్శకంగా సుపరిపాలన అందించుటకు వివిధ శాఖలను పునర్వ్యవస్తీకరించి, సిబ్బందితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ బలోపేతం చేసిందని అన్నారు.

2లో...



మాట్లాడు తున్న కలెక్టర్ వరుణ్‌రెడ్డి

## భానుడి భగభగ





వడదెబ్బ లక్షణాలు, ముందు జాగ్రత్త చర్యలు, నివారణ మార్గాలు

*ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. పగటిపూట బానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మార్చి నెలలోనే ఇంత ఎండ తీవ్రత ఉంటే మే నెలలోనే ఏ విధంగా ఉండబోతుంది. ఈ ఏడు తీవ్రమైన ఎండలు ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగా కనబడుతున్నాయి వడదెబ్బ తగలకుండా ఎలా నివారించుకోవచ్చు అసలు వడదెబ్బ అంటే ఏమిటి? ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, డాక్టర్లు ఏమి సూచిస్తున్నారు?

---వడదెబ్బ అంటే ఏమిటి..(హీట్ స్ట్రోక్)...

పరిసరాల్లో ఎక్కువ ఉష్ణోగ్రత వల్ల శరీరంలోని వేడిని నియంత్రించే విధానం విఫలమవడం. ఎక్కువ వేడియైన వాతావరణంలో సరైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా వ్యాయామం చేయడం వల్ల కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలైనప్పుడు ఇది సంభవిస్తుంది. అధిక ఉష్ణోగ్రతలు శరీరం యొక్కప్రాథమిక అవయవాలను విఫల మయ్యేలా చేస్తాయి.

వివరాలు 2 లో..

## ప్రజలకు చేరువలో.... ప్రభుత్వ సేవలు



జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :* ప్రజలకు అంత్యంత చేరువలో ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సుపరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అందనపు కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో వేడుకలలో పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ కన్న కలలను సాకారం చేసుకున్నాం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి :** ప్రజలకు జవాబుదా రీతనంగా ఉంటూ అత్యంత పారదర్శకంగా సుపరిపాలన అందించు టకు వివిధ శాఖలను పునర్వ్యవస్తీకరించి, సిబ్బం దితో పాటు అధికారాలు, అవసరమైన నిధులు అందజేస్తూ బలోపేతం చేసిందని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంగా ఉన్నప్పుడు వివిధ పనుల నిమిత్తం వ్యయ ప్రయాసాలకోర్చి వెళ్లినా కొన్నిసార్లు పనులు అయ్యేవి కావని, కానీ నేడు నూతనంగా నిర్మల్ జిల్లా ఏర్పాటుతో పాటు రెవెన్యూ డివిజన్లు, మున్సిపాలిటీలు, మండ లాలు, గ్రామపంచాయతీల ఏర్పాటు చేసుకోవడం వల్ల ప్రజలకు మరింత చేరువై సుపరిపాలన



అందించుటకు మానిటరింగ్ చేయుటకు సులువైయిందన్నారు. అన్ని కార్యాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండేవిధంగా నిర్మించిన సమీకృత నూతన కలెక్టరేట్ ప్రారంభించుకున్నామని అన్నారు. జిల్లాలో మెడికల్ కాలేజీలు, మంజూర య్యాయని అన్నారు. కొత్తగా ఇంజనీరింగ్ కాలేజ్,



ఐటి టవర్ రాబోతుందని అన్నారు. సుపరిపాలన సంస్కరణలు చేపట్టడం ద్వారా ప్రతీశాఖ ప్రజలకు మరింత చేరువై బాధ్యతగా పనిచేస్తున్నాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుశాఖకు ఇన్నోవా వాహనాలు, నిధుల కేటాయింపు, షీటీమ్‌ల ఏర్పాటుచేసి ఫ్రెండ్లీ పోలీసు వాతావరణం కల్పించిందని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి ద్వారా సౌకర్యాలు ఏర్పడ్డాయని, ప్రజలు గ్రామాలలో ఉండడానికి మొగ్గు చూపుతున్నారని, ఇదే తెలంగాణ సాధించిన ప్రగతికి గీటురాయి అని అన్నారు. అలాగే తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి తెలంగాణలో గ్రామ గ్రామాన సుపరిపాలన అంది స్తున్నామని తెలిపారు. వికలాంగులకు 3116 రూపాయల పెన్షన్ ఉండగా అదనంగా వెయ్యి రూపాయలు పెంచడం జరిగిందని, 4116 రూపాయలు జూలై నుంచి ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత చేపట్టిన సంస్కరణలు, సుపరిపాలన, ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మననం చేసుకో వడానికి 21 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తు న్నామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువలో సుపరి పాలన అందిస్తూ మన్ననలు పొందుతుందని అన్నారు. ప్రతీ కార్యక్రమంలో పారదర్శకత ఉండేలా ఆన్‌లైన్ వ్యవస్థను పటిష్టపరిచి టిఎస్ ఐపాస్, టిఎస్ బిపాస్, ధరణి, మీసేవ వంటి విధానాల ద్వారా ఒక్కపైసా ఖర్చు లేకుండా గడువులోగా అనుమతులు ఇస్తున్నదని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వ కార్యక్రమాలు తీసుకెళ్లడం కోసం కొత్త జిల్లాలు,



రెవెన్యూ డివిజన్లు, మండలాలు, నూతన పురపా లికలు, గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసుకు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఆర్డీవో స్రవంతి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# భానుడి భగభగ ప్రజలు విలవిల

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** తెలంగాణ రాష్ట్రంలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లాలో ఎండ తీవ్రత అధికంగా ఉంది. పగటిపూట బానుడు తన విశ్వరూపాన్ని ప్రదర్శిస్తున్నాడు. మార్చి నెలలోనే ఇంత ఎండ తీవ్రత ఉంటే మే నెలలోనే ఏ విధంగా ఉండబోతుంది. ఈ ఏడు తీవ్రమైన ఎండలు ప్రజల్ని ఇబ్బంది పెట్టే విధంగా కనబడుతున్నాయి వడదెబ్బ తగలకుండా ఎలా నివారించుకోవచ్చు అసలు వడదెబ్బ అంటే ఏమిటి? ఎలాంటి ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలో, డాక్టర్లు ఏమి సూచిస్తున్నారు?

**---వడదెబ్బ లక్షణాలు**

ఎండవేడిని తట్టుకోలేక కొంతమందిలో తీవ్రమైన నీరసం, నిస్సత్తువ, నిస్త్రాణత ఉంటుంది. చుట్టు పక్కన ఉన్న వేడిగాలిని శరీరం తట్టుకోలేకపోతుంది. చల్లబరుకోవడానికి ఇది ఒక హెచ్చరిక విపరీతంగా చెమట పట్టడం, వ్యాస ఎక్కువగా తీసుకోవాల్సి రావడం, ఎక్కువ చెమట పట్టటం వల్ల, శరీరంలో లవణాలు కూడా బయటకు వెళ్లిపోతాయి, నాడీ వేగం కూడా తగ్గుతుంది. ఇదే పరిస్థితి ఎక్కువసేపు కొనసాగితే వడదెబ్బకు దారితీస్తుంది. మనిషి ప్రాణాలు కూడా పోవచ్చు

**--హీట్ స్ట్రోక్ నియంత్రణ, చికిత్స విధానం,,,**



వడదెబ్బకు గురైనప్పుడు నివారించడానికి అధికంగా నీరు తీసుకోవాలి, నీటి శాతం ఎక్కువగా ఉన్న పదార్థాలు తినాలి ముఖ్యంగా పుచ్చకాయ, స్ట్రాబేర్రి జ్యూస్ త్రాగాలి. అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉంటూ చల్లటి వాతావరణంలోకి మారాలి.

**--హీట్ స్ట్రోక్‌కు చికిత్స...**

వడదెబ్బకు గురైనప్పుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే, ప్రయత్నం చేయాలి సైలెంట్ నీళ్ల చల్లడం, ఫ్యాన్ గాలి దారాలంగా ఉండే చోటికి వెళ్లడం, డాక్టర్ సలహా తీసుకోని చల్లటి సెలైన్లను నరాల ద్వారా ఎక్కించడం కూడా చేయవచ్చు.

**---వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు...**

-ఎండలో ఎక్కువ తిరగరాదు...

-అవసరమై బయటికి వెళితె నెత్తికి గొడుగు లేదా టోపి రక్షణగా వాడాలి...తగీనన్ని నీళ్ల తాగాలి.

**--కారం, మాసాల పదార్థాలు తినడం తగ్గించాలి.**

-తేలికపాటి ఆహారం తీసుకోవడం మజ్జిగ తాగడం

-ప్రతి అరగంటకోకసారి తగినంత నీరు త్రాగడం.. ఈ జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి.

# ప్రజలకు చేరువలో ప్రభుత్వ సేవలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి :** ప్రజలకు అంత్యంత చేరువలో ప్రభుత్వ సేవలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సుపరిపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని జనకాపూర్ రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అందనపు కలెక్టర్ రాజేశం, చాహత్ బాజ్‌పాయి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కులతో వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో ఉన్న హక్కుల ప్రకారం ఎన్నో ఉద్యమాలు, పోరాటాలతో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని, రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన నూతన జిల్లాల ఏర్పాటులో భాగంగా ఏర్పడిన కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే వందల కిలోమీటర్లు ప్రయాణించవలసి వచ్చేదని, జిల్లా ఏర్పాటుతో ప్రజలకు చేరువులో జిల్లా కేంద్రం ఉండడంతో సేవలు వేగవంతంగా అందుతున్నాయని అన్నారు. పాలన సులభంగా అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జిల్లాల విభజన ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు సత్వరంగా అందుతాయని, ఆసిఫాబాద్ జిల్లాలో మూడు మండలాలు నూతనంగా ఏర్పాటు చేయడం జరిగిందని, కాగజ్‌నగర్‌ను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడంతో పాటు తండాలు, గూడాలను కలుపుతూ 166 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం జరిగిందని , దీంతో ప్రజలకు అతి చేరువగా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలతో రాష్ట్రం దేశానికి ఆదర్వంగా నిలుస్తుందని అన్నారు. ఈ ఘనత ఉద్యోగులు అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు ప్రభుత్వం ద్వారా అందించే సేవలకు నిర్ణిత సమయం నిర్ణయించి అమలు చేయడంతో అభివృద్ధి సాధిస్తున్నామని అన్నారు. అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలతో మమేకమైన పనిచేయాలని, సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రాజేశ్వర్, జడ్పిటిసి అరిగెల నాగేశ్వర్‌రావు, పీఏసీఎస్ అధ్యక్షులు అలిబిన్ అహ్మద్, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్ వన్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



**మొదటి పేజి తరువాయి :** శనివారం సాయంత్రం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో గ్రూప్-1 పరీక్షా కేంద్రాల వద్ద నిర్వహిస్తున్న బందోబస్తు అధికారులతో సిబ్బందితో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ఆదివారం జిఆల్ల కేంద్రంలో 19 పరీక్షా కేంద్రాలలో 61900 అభ్యర్థులు గ్రూప్ వన్ ప్రాథమిక పరీక్షను రాయనున్నట్లు తెలిపారు. పరీక్షాల కేంద్రాల వద్ద 144 సెక్ష్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల బయట బందోబస్తు ప్రక్రియ పోలీసు శాఖ ద్వారా నిర్వహించబడుతుందని, అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంతంగా పరీక్షను పూర్తిఅయ్యేవిధ:ంగా ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. అభ్యర్థుల పరీక్షా కేంద్రానికి 8.15నిమిషాలకు అనుమతిస్తారని, త్వరగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. 10.15 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోని అనుమతించారని అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సి సమైజాన్ రావు, డీఎస్పీలు వి. ఉమేందర్, ఉమామహేశ్వరరావు, సీఐలు, ఎస్సైలు, రిజర్వ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హోంగార్డులు పెన్షన్ ఆధారిత పథకాలలో చేరాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



శనివారం సాయంత్రం స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో 38 సంవత్సరాలు పాటు హోంగార్డుగా విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన కె.విఠల్ పదవీ విరమణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంగార్డుకు సిబ్బంది సమక్షంలో శాలువా, పూలమాల, బహుమతిని అందజేసి సత్కరించారు. హోంగార్డు కె.విఠల్ 1985వ సంవత్సరంలో పోలీసు శాఖలో అడుగుపెట్టారు. తదనంతరం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఎక్కువ కాలం పని చేసిన వ్యక్తిగా, నిమ్మకంగా ఉంటూ విధులను నిర్వర్తించే వారిని తెలిపారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీలు ఎస శ్రీనివాస్‌రావు, సమయ్ జాన్‌రావు, డీఎస్పీలు వి ఉమేందర్, పోతారాం శ్రీనివాస్, ఉమామహేశ్వర్‌రావు, సీఐలు, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్, హోంగార్డు ఆర్ఐ బి. శ్రీపాల్ పాల్గొన్నారు.

# మంత్రి అవినీతి, అక్రమాలను అంతం చేద్దాం

**- మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతి, అక్రమాలను అంతం చేద్దామని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోన్ మండలంలోని మాధాపూర్ గ్రామంలో పోరాట యోధులు శివాజీ మహారాజ్, కొమురంభీమ్, చాకలి ఐలమ్మ విగ్రహాలను జిల్లా బీజేపీ నాయకులతో కలిసి శనివారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ శివాజీ మహారాజ్, కొమురంభీమ్, చాకలి ఐలమ్మ పోరాట యోధుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. ప్రాంతాలు వేరైనా, పరిస్థితులు వేరైనా ప్రజల పక్షాన నిలబడి పాలకులతో పోరాటంచేసి అంతిమ విజయం సాధించారని గుర్తుచేశారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అవినీతి, అరాచక పాలనను కూడా అంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సోన్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుంది

**-ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసనసభ్యులు బాల్క సుమన్**

మొదటి పేజీ తరువాయి...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



ప్రజలకు సుపరిపాలన అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యులు బాల్క సుమన్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో శనివారం సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి.మధుసూదన్ నాయక్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి దాసరి వేణు, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి బి.శేషాద్రి, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో మారుమూల ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి రావాలంటే దాదాపు వందల కిలోమిటర్లు ప్రయాణించి ఎంతో శ్రమ, వ్యయప్రయాసలకు ఓర్చి ఎంతో కష్టపడవలసి వచ్చేదని, ఈ క్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రభుత్వం అధికార వికేంద్రీకరణ చేస్తూ నూతన జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరవలో ఉంచడం జరిగిందని అన్నారు. ప్రజలు వివిధ రకాల ప్రభుత్వ సేవల కోసం జిల్లా కార్యాలయాల చుట్టూ తిరుగకుండా ప్రతి జిల్లాలో ఒకే చోట అన్ని ప్రభుత్వ సేవలు అందించాలనే ఉద్దేశనయంతో సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) భనాన్ని ఏర్పాటు చేసి, వివిధ రకాల సేవల నిమిత్తం వచ్చే ప్రజల కోసం అన్ని శాఖలను ఒకే చోట కేంద్రికృతం చేయడం జరిగిందని తెలిపారు. సాగు నీటిపారుదల ప్రాజెక్టులు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, వైద్య కళాశాల, 1వేయి 200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, పర్యాటక రంగంలో కవ్వాల్ పులుల అబయారణ్యం, శివ్వారం, గాంధారి ఖిల్లా లాంటి ఎన్నో అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నుండి అంతర్గాం వరకు గోదావరి మీదుగా వంతెన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం నిర్ధేశించిన లక్ష్యాలను సాధించే దిశగా అధికారులు సమన్వయంతో పని చేయాలని, అన్ని మున్సిపాలిటీలలో ఏర్పాటు చేస్తున్న సమీకృత కూరగాయల యార్కెట్, వైకుంఠధామాలు ఇతర ప్రజా సౌకర్యాల అభివృద్ధి వేగవంతం చేయాలని తెలిపారు. మండలాల అభివృద్ధిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారుల పాత్ర కీలకమని, పంచాయతీ కార్య దర్శులు, సర్పంచులను సమన్వయం చేసుకొని పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగాణాలు ఇతర పనులను పూర్తి చేసేందుకు కృషి చేయాలని పనులను శాఖ పనులుగా గుర్తించకుండా అన్ని శాఖల అధికారులు కలిసి సమిష్టిగా పని చేయాలని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం 24 గంటల నిరంతరాయంగా ఉచిత విద్యుత్ అందిస్తుందని, ఈ క్రమంలో చెన్నూర్ నియోజకవర్గంలో 2014 ముందు 45 వేలు ఉన్న విద్యుత్ కనుక్షన్లను 83వేలకు పెంచడం జరిగిందని, విద్యుత్ రంగంలో సుమారు 257 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. రైతుల నుండి రబీలో 31వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా ఈ సారి ఇప్పటికే 61వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, ఆయిల్‌ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సాహించి జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల సముదాయాన్ని రాష్ట్ర యంత్రాంగం ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల సంక్షేమమం కోసం కృషి చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 9సంవత్సరాలలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని, పోలీస్ సేష్టన్లు, కమీషనరేట్లు, ప్రతి జిల్లాలో సమీకృత కలెక్టరేట్, వైద్య కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీ, పురపాలక సంఘంలో డంపింగ్ యార్డు, వైకుంఠదామం, నర్సరీ ఏర్పాట్లతో పాటు మున్సిపాలిటీలో టిఎస్-ఐపాస్, బి పాస్ ద్వారా గృహ నిర్మాణాలు, పరిశ్రమల స్థాపన కోసం అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ తిరుపతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త



## గ్రూప్-I పరీక్షలకు ప్రత్యేక బస్సులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ ఆర్టీసీ బస్‌స్టేషన్ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్‌కు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ ఎన్.సాయన్న తెలిపారు. ఆదివారం ఉదయం 5 గంటల నుంచి అభ్యర్థులనఉ దృష్టిలో పెట్టుకుని అవసం మయినన్ని బస్సులు ఆదిలాబాద్, నిజామాబాద్‌కు నడుపుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 7382842265 నెంబర్‌కు బస్టాండ్ విచారణ హెల్ప్ డెస్క్‌కు ఫోన్ చేయాలని ఆయన కోరారు.

## చెల్లాచెదురైన ఇళ్లు.. ఆదుకోవాలని వేడుకోలు

ఖానాపూర్, ప్రభాతవార్త :



గాలివాన బీభత్సంకు ఖానాపూర్ పట్టణంలోని శ్రీరామ్ నగర్‌కాలనీలో నివాసం ఉంటున్న కంచిరాధ ఇళ్లు చెల్లాచెదురైపోయిందని బాధితురాలు అన్నారు. శనివారం రోజున మధ్యాహ్నం ఒక్కసారిగా గాలివాన రావడంతో కంచి రాధకు చెందిన రేకుల ఇళ్లు చెదురు అయిపోయింది. గాలి ఎక్కువగా రావడంతో ఇంటిపై గల రేకులు కొట్టుకుపోయాయి. ఇంట్లో ఉన్న సామానులు వానకు పూర్తిగా తడిసిపోయాయి. కంచి రాధ నిరుపేద కుటుంబం కావడంతో ప్రస్తుతం దిక్కుతోచని పరిస్థితి నెలకొందని స్థానికులు అంటున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ నాయిని స్రవంతి, సంతోష్, సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. తప్పకుండా ప్రభుత్వం నుంచి సాయం అందేలా చూస్తామని హామీనిచ్చారు.

## 12వ తేదిన ఇంధిరాపార్కు వద్ద డీఎస్పీ ధర్నా

నిర్మల్, ప్రభాతవార్త :



ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భవించిన రెండోరోజు నుంచి భారత రాజ్యాంగ ప్రతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ పౌరునికి అందించాలని డిమాండ్ చేస్తుంది. ఇందులో భాగంగా మండలస్థాయిలో తహసిల్దార్లకు, జిల్లా కలెక్టర్‌కి విన్నవించిన, రాష్ట్ర వ్యాప్తంగా 40 రోజులు సుధీర్ఘపోరాటం జరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి స్పందన లేని కారణంగా ఈనెల 12వ తేదిన హైదరాబాద్‌లో డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా కార్యక్రమం చేపట్టామని తెలియజేస్తున్నామన్నారు. ఈ దేశంలో ప్రతీ పౌరునికి న్యాయం జరగాలన్న, భారత రాజ్యాంగంపై అవగాహన అవసరం కాబట్టి దర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ధర్నాకి ప్రజలందరూ తరలిరావాలని పిలుపునిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ ప్రచార కమిటి సభ్యులు రవీంధర్ మహారాజ్, సుధాకర్ మహారాజ్, శ్రీనివాస్ మహారాజ్, ప్రవీణ్ మహారాజ్‌లు పాల్గొన్నారు.

# జిల్లాలో కేసిఆర్ పర్యటనతో జిల్లాకు ఒరిగింది ఏమీ లేదు

**-బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తులా ఆంజనేయులు**

మంచిర్యాల, ప్రభాతవార్త



శనివారం రోజు స్థానిక మంచిర్యాల్ పట్టణంలోని బిజేపి జిల్లా కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బిజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి తుల ఆంజనేయులు మాట్లాడుతూ శుక్రవారం మంచిర్యాల జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన ద్వారా ఈ జిల్లాకు ఏదైనా మేలు జరుగుతుందేబో అని అందించాము కానీ ఈ జిల్లాకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. పాత పథకాలు ఏవైతే ఉన్నాయే పాత హామీలు ఏవైతే ఉన్నాయే వాటిని మాత్రమే మళ్లీ ఒకసారి రిపీట్ చేయడం జరిగింది. తప్ప కొత్తవి ఈ జిల్లాకు ఇచ్చినటువంటి ఏమీ లేదు అంతేకాకుండా సింగరేణిని బిజెపి ప్రైవేటీకరణ చేస్తుందని చెప్పేసి తప్పుడు ప్రచారాన్ని మళ్లీ చెప్పడం ప్రారంభించారు. కానీ సింగరేణిని ప్రవైటీకరణ చేస్తుంది, బిఆర్ఎస్ పార్టీ ఎందుకు అనంటే ఇప్పటికే సింగరేణిలో 40,000 మందికి పైగా ప్రైవేట్ కాంట్రాక్ట్ ఎంప్లాయ్లను తీసుకొని పనిచేపిస్తుంది. బిఆర్ఎస్ పార్టీ కానీ అది కప్పిపుచ్చుకొని కేవలం బజేపి పైన మాత్రమే నిందలు వేయడం జరుగుతుంది అదేవిధంగా సింగరేణిలో 200 కోట్ల డిజిల్ కుంభకోణం జరిగిన కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వము సింగరేణి అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు అంతేకాకుండా 2018 ఎలక్షన్ల ప్రచారంలో వచ్చిన కేసిఆర్ ఇక్కడ పదివేల కోటర్స్ కార్మికుల కోసం ఏర్పాటు చేస్తానని చెప్పి ఇప్పటివరకు దాని కోసం మంతనాలు కూడా విద్యార్థి నిరుద్యోగుల పైన ఎలాంటి ప్రేమ లేదు అని చెప్పడానికి నిదర్శనం సింగరేణి సంబంధించిన బొగ్గు బావులను పక్క రాష్ట్రాల్లో టెండర్లు దక్కించుకోవడం జరుగుతుంది. కానీ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రైవేటు డిమాండ్ చేస్తున్నాం. మెడికల్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం ఇస్తే నేనే తెచ్చాము అని చెప్పేసి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అదే విధంగా రైతులను కూడా మోసం చేసే విధంగా కేసిఆర్ మాట్లాడారు. ఎందుకంటే ఇప్పటివరకు వరి ధాన్యాలను పూర్తిగా కొనుగోలు చేయని ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ పత్రిక విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు, పెద్దపెల్లి పురుషోత్తం, బొయిని హరికృష్ణ, మల్లికార్జున్ రాకేష్‌రేణ్‌వా, అశోక్, జైపాల్ రెడ్డి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను గుర్తించని పాలక ప్రభుత్వం

**-కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియూ రామకృష్ణాపూర్ ఏరియా కమిటీ**

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త

కాంట్రాక్ట్ కార్మికుల సంఘం సిఐటియూ ఆధ్వర్యంలో సిహెచ్‌పిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల అడ్డ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పెద్ద లచ్చన్న, గంధం రవి మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలోని కలెక్టర్ ఆఫీస్ ఓపెనింగ్‌కు విచ్చేసిన రాష్ట్రమంత్రి న్నిటి బహిరంగ సభలో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల గురించి ఒక్క మాట మాట్లాడకపోవడం కార్మికులను మోసం చేయడమే అవుతుంది అన్నారు. అదేవిధంగా సింగరేణిలో ఉత్పత్తి అయ్యే ప్రతి బొగ్గు ఉత్పత్తిలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ ఉందనేది గుర్తించలేదు అన్నారు. అలాగే కాంట్రాక్ట్ కార్మికులు ఎందో ఆశతో ఎదురు చూసిన నిరాధే మిగిలిచారు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో సింగరేణి కూడా ఎంతో కోలాహలంగా దశాబ్ది ఉత్సవాలను జరుపుతున్న సింగరేణి యాజమాన్యం సైతం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను వాడుకుంటుందే తప్ప వారిని ఎక్కడ మాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల పైన సవతి తల్లి ప్రేమని చూపిస్తూ, తమ నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నాయి అని పేర్కొన్నారు. అదేవిధంగా పరిశ్రమలకు సంబంధించి ఐదు జివోలు విడుదల చేసి సంవత్సరాలు గడుస్తున్న గెజిట్ చేయకుండా కాలయాపన చేస్తున్నారు అని గత సంవత్సరంలో జీవో నెంబర్ 22న గెజిట్ చేయాలని సింగరేణి వ్యాప్తంగా 18రోజుల సమ్మె చేసిన, కోల్‌బెల్ట్ ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రికి మెమొరండలు ఇచ్చినప్పటికి కార్పొరేట్ల లాభార్జన కొరకు వాటిని గెజిట్ చేయకుండా తాత్సర్యం చేస్తున్నారు అన్నారు. ఇక మంచిర్యాల పర్యటన సందర్భంగానైన ఆయన తీపి కబురు చెప్తాడని కాంట్రాక్ట్ కార్మికులంతా ఎంతో ఆశగా ఎదురు చూసిన, ఎలింటి మాట లేకుండా వెళ్లిపోవడం రేపు రాబోయే ఎన్నికల ఓట్లకు దూరమవ్వడమే అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేష్, రాజయ్య, మల్లయ్య, అంజయ్య, రామరాజు, బానయ్య, వనిత, గమ్మీ, ప్రేమలత, రూప, లక్ష్మీ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సామాన్య ప్రజలను వేధిస్తున్న అధికార పార్టీ మహిళా నాయకురాలు

మందమర్రి, ప్రభాతవార్త



నిన్న మంచిర్యాలలో జరిగిన ముఖ్యమంత్రి కేసిఆర్ బహిరంగ సభకు జనసమీకరణ కోసం మందమర్రి ఏరియాలో వివిధ వార్డులలో కొంతమంది నాయకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి బొట్లు పెట్టడం వంటి కార్యక్రమాలతో ప్రజలను బహిరంగ సభకు ఆహ్వానిస్తే కొందమంది మహిళా నాయకురాలు వారి వార్డులలో పేద మహిళలను, చదువురాని అమాయకులను మీరు కేసిఆర్ బహిరంగ సభకు రానట్లయితే మీ గవర్నమెంట్ పెన్షన్ కట్ చేపిస్తాము. మీకు లోన్లు రాకుండా చేస్తాము. గవర్నమెంట్ నుంచి రావాల్సిన ఎలాంటి సంక్షేమ పథకాలు అందకుండా చేస్తామని భయపెట్టడం జరిగిందని చాలా మంది తమ బాధను వెళ్లబుచ్చారు. వయసు మాద పడి ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పటికి పెన్షన్ ఆగిపోతుందని భయంతో రావాల్సి వస్తుందని అన్నారు. తెలంగాణ మీద అభిమానంతో టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుంటే ఇలాంటి నాయకులు, నాయకురాలు, మమ్మల్ని తీవ్రంగా వేధిస్తున్నారని మాపై వీళ్ల పెత్తనం ఏమిటో మాకు అర్థం కావడం లేదని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలన్ని అడ్డదారిలో పొందే వీళ్ల ప్రజల్ని భయపెట్టడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం చేసే పనులు ప్రజలకు నచ్చినట్లయితే స్వచ్ఛందంగా ప్రజలే సభలకు వస్తారు కానీ ఇలా బలవంతంగా తరలించడం ఏమిటని మరికొంతమంది వాళ్ళ బాధను వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే ఇకనైనా వీరి నుంచి సామాన్య ప్రజల్ని కాపాడగలుగుతారని ప్రజలు కోరడమైంది.

# కాంగ్రెస్ బహిరంగ సభకు బయలుదేరిన బెల్లంపల్లి నాయకులు

బెల్లంపల్లి, ప్రభాతవార్త

సీఎల్పీ నేత బట్టి విక్రమార్క వేయి కిలోమీటర్ల మార్చ్ పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా నల్గొండ జిల్లా దేవరకొండలో బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ ఏఐసిసి మెంబర్ మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్‌సాగర్ రావు, డిసిసి అధ్యక్షులు సురేఖప్రేమ్‌సాగర్ రావు ఆదేశాల మేరకు టిపిసిసి, ఓబిసి రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, బెల్లంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు నాతరి స్వామి ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు తొంగల మల్లేష్, మండల ప్రెసిడెంట్ బాకం మల్లేష్, సీనియర్ నాయకులు ఎండి గౌస్, ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ ఆరకొండ మొండి, బిసి సెల్ జిల్లా కో చైర్మన్ బండి లక్ష్మణ్, మాజీ ఎంపిటీసీ బావండ్ల పెల్లి స్వామి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కొమ్ము రాజన్న, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

# లయన్స్ క్లబ్ కేబినెట్ నియామకం

మంచిర్యాల, ప్రభాతవార్త



గత 10సంవత్సరాలుగా లయన్ సభ్యునిగా సమాజానికి, యువతకి అందిస్తున్న సేవలకుగాను జిల్లా గవర్నర్ లయన్ హనుమండ్ల రాజిరెడ్డి తన క్యాబినెట్‌లో 2023-24 సంవత్సరానికిగాను కోర్ టీం మెంబర్‌గా ఉదారి చంద్రమోహన్ గౌడ్ నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కేబినెట్ మెంబర్‌గా లయన్స్ అంతర్జాతీయ సంస్థ, జిల్లా నిర్దేశించిన విధానాలకు లోబడి దాని లక్ష్యాలకు అనుగుణంగా, పరిపాలనలో, సమాజ సేవలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ సమాజంలో లయన్ సంస్థ కీర్తిని పెంపొందిస్తానని చంద్రమోహన్ గౌడ్ ఉదారి తెలిపారు. గర్నర్ టీంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణిఖని డిస్పెన్సరిని సందర్శించిన మందమర్రి జియం

మందమర్రి, ప్రభాతవార్త



మందమర్రి ఏరియాలోని కళ్యాణిఖని డిస్పెన్సరిని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.మోహన్ రెడ్డి దర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డిస్పెన్సరీలోని ల్యాబ్, ఒ.పి.పి.ఎం మొదలగు విభాగాలను పరిశీలించి డిస్పెన్సరీ డి.వై.సి.ఎం.ఓ. డాక్టర్॥జనార్ధన్‌ను డిస్పెన్సరీలో ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఉద్యోగులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు..ఇయం రాజేశ్వర్ రెడ్డి, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ప్రభాకర్, ఎస్.ఎస్.ఓ.రవి, డాక్టర్లు, డిస్పెన్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ

హాజీపూర్, ప్రభాతవార్త



మండలంలోని నర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిదిలో బుగ్గగట్టు నుండి నర్సింగాపూర్ వెళ్లే దారిలో ఆ గ్రామస్థులు గత కొన్ని సంవత్సరాల నుంచి ఎదుర్కొంటున్న సమస్యకు స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు శాశ్వత పరిష్కారం చూపారు. రూ.36 లక్షలతో చేపట్టనున్న కల్వర్టు(బ్రిడ్జి) నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. బ్రిడ్జి పనులు తొందరగా ప్రారంభించి పూర్తి చేయాలని సదరు కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్టపల్లి మంజుల-సత్యనారాయణ, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్, జెడ్పీ కోఆప్షన్ నహీం పాషా, మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మొగిలి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చెలిమల చందు, మట్టపల్లి వెంకటేష్, చారి తిరుపతి రెడ్డి, నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన రైతు

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలం నుంచి కుంటాల వెళ్లే మార్గ మధ్యలో మూడు కోట్ల 30లక్షల వ్యయంతో వంతెన నిర్మాణాలు చేపట్టారు. వర్షాకాలం దరి చేరుతున్న పనులు ఇంకా పూర్తవ్వలేదు. వంతెనను ఆనుకొని కమల అనే రైతు పొలంలో గుండా తాత్కాలిక రహదారి నిర్మించారు. అదే రైతు చేనులో కొన్ని బండరాలను డంపు చేశారు. వర్షాకాలం దరి చేరుతుందన్న చింతతో రైతు కాంట్రాక్టర్లు బండరాళ్లను తీసి వేయాల్సిందిగా అలాగే మనుపటి వంతెన పక్కన గల కాలువ లాగా చేసినచో పొలంలో నీళ్లు వచ్చే అవకాశాలు తగ్గుతాయని కోరారు. దీనికి కాంట్రాక్టర్ ససిమేరా నిరాకరించడంతో రోడ్డుపై బైఠాయించారు. వాగును దాటడానికి ఏర్పచిన తాత్కాలిక రహదారిపై ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎంపీపీ సజన్ రాథోడ్ రైతుకు న్యాయం జరిగేలా చూస్తామని, రైతు సమస్యను తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితులు అదుపు దాటకుండా వ్యవహరించారు.

# ఘనంగా ఇప్ప పువ్వు పండుగ

**- హాజరైన జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి**

ఉట్నూర్, ప్రభాతవార్త:

ఇప్ప పువ్వు పండుగ శనివారం ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో గల సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది ముందుగా ఇప్ప చెట్టుకు ప్రత్యేక పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ మాట్లాడుతూ ఇప్ప పువ్వు ద్వారా అనేక ప్రయోజనలున్నాయని ఇప్ప లడ్డూలు గర్భిణు మహిళల పాలిట గొప్పవరమని ఇప్ప లడ్డూ ద్వారా మహిళల్లో రక్తహీనద సమస్యను దూరం చేయవచ్చుని సర్వ ఔషద గుణాల సమూహాం ఇప్ప చెట్టు అని అన్నారు. ఆదివాసీ సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని ఆయన అన్నారు. ఆదివాసీ చిన్నారుల నృత్యాలను తిలకించారరు. ఈకార్యక్రమంలో రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలు ఈశ్వరిబాయి, ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావ్, పద్మ శ్రీ అవార్డు గ్రహీత కనక రాజు, మాజీ ఎస్పీ, ఎసీన కమిషన్ సభ్యురాలు నీలబాయి, జీవ వైవిద్య నిర్వహణ కమిటీ సభ్యులు



మర్సుకోల తిరుపతి, జిల్లా సార్మేడి దుర్గు, మాజీ ఎంపీటీసీ సలీం, సిడాం అర్జున్ పాల్గొన్నారు.

## కేఎన్‌ఆర్ నిర్లక్ష్యం.. ఇబ్బందుల్లో ప్రయాణికులు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నేరడిగొండ ఉరి మధ్యలో నుంచి నేషనల్ హైవే 44 రహదారి రోడ్డు ఊరి మధ్యలో నుంచి వెళ్లడం వల్ల స్థానికులు రోడ్డు దాటడానికి ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో అయితే 44వ రహదారి పైన ఎన్నో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇవన్నీటికి కారణం రోడ్డు మధ్యలో లైట్ సెట్టింగ్స్ పెట్టకపోవడం వల్ల రోడ్డు దాటే క్రమంలో లైట్స్ కనిపించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మనుషులకే కాకుండా పశువులు కూడా బలి అవుతున్నాయి. మండలంలో ఉన్న ఆయా బస్టాండ్‌లో వద్ద కనీసం తాగడానికి నీరు కూడా లేక పోవడం దురదృష్టకరమని, తాగడానికి నీరే కాకుండ బస్ స్టేషన్ పక్కన టాయిలెట్ రూమ్స్ లేక పోవడం వల్ల గ్రామస్తులు, వచ్చిపోయే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మండల కేంద్రంలోని రోడ్డు ఇర వైపులా సరైన జాలిలు సైతం లేకపోవడం వల్ల అనేక రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తున్నాయి.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



టైం స్కేల్ వర్తింప చేస్తామని కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్దీకరణ చేస్తానని మార్చిలో హామీ ఇచ్చారు. ఆ హామీలు ఎంజీఎస్ఆర్‌జీఎస్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఎటువంటి క్రమబద్దీకరణ గాని టైం స్కేల్ గాని ఇప్పటి వరకు ప్రకటించపోవడంపై ముఖ్యమంత్రి వరకు ఈ విషయం చేరాలని మండల కేంద్రానికి దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు రావడంతో ఎంజీఎన్‌ఆర్‌జీఎస్ ఉద్యోగులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఈసీ నరేందర్, టీఏలు దేవన్న, రాకేష్, అనసూయ, సుజాత, ఏపీఓ సంగీత, దినేష్ ఉన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని బీఆర్ఎస్ పార్టీ మండగూడ గ్రామ పార్టీ అధ్యక్షులు మామిడి మల్లారెడ్డి అన్నారు. దివ్యాంగులకు నెలకు పెన్షన్ రూ.4116 పెంచడంతో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేందర్‌రావు, ఉప సర్పంచ్ రవీందర్, జైనథ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కెర ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు వినోద్, సురేష్, ఆశన్న, రమేశ్ పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం అద్వర్యంలో చైర్మన్ కు ఘన సన్మానం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మం దలం రామకృష్ణ కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వ ర్యంలో నుస్తులా పూర్ సహకార సం ఘం అద్యక్షు లుగా రెండవసారి ఎన్నికైన సందర్భంగా గుజ్జుల రవిందర్‌రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో రెడ్డి సంఘం అద్యక్షులు దావు సంపత్ రెడ్డి ,సర్పంచ్ మీసా అంజయ్య,ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి.ప్రధాన కార్యాదర్శి ఎడ్ల భూమిరెడ్డి,కోశాదికారి సంది మోహన్ రెడ్డి,ఉపాద్యక్షులు ,పాలకవర్గం తదితరులు పాల్గోన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## పిల్లలకు అన్నప్రాసన

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని బాలాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో ఆరు నెలల పిల్లలకు అన్నప్రసాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల వినోద్, ఏఎన్ఎం మమత, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు సునంద, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెగిపడిన విద్యుత్ తీగ

**-గేదె మృతి**

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని గిమ్మ గ్రామంలో శనివారం ఉదయం 33/11 కేవీ విద్యుత్ తీగ తెగిపడి గ్రామానికి చెందిన మాదవి అనిల్‌కుమార్ అనే రైతుకు చెందిన గేదె మృతి చెందడం జరిగింది రైతు గ్రామస్తులు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మేత మేయడానికి వెళ్లి వచ్చిన గేదెను ఇప్పటిలాగే పశువుల పాక ఖాళీ స్థలంలో గేదెను కట్టి వేయడం జరిగింది. విద్యుత్ తీగ తెగిపడి గేదెపై పడడంతో గేదె అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది. ఈవిషయంపై గిమ్మ పశువైద్యాధికారి సిద్ధార్థ, విద్యుత్ శాఖ లైన్‌మెన్ ఎల్లయ్య, గ్రామ విద్యుత్ ఆపరేటర్ సోహెల్‌కు లిఖితపూర్వకంగా విన్నవించారు. ఈవిషయం తెలుసుకునక్న వారు సంఘటన స్థలానికి చేరుకొని గేదెను పంచనామా నిర్వహించి నివేదికను జిల్లా పశువైద్యాధికారులకు అందించారు. గేదె విలువ రూ.60000 ఉంటుందని తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు గ్రామ సర్పంచ్ కోల సుమ పరమేశ్వర్, ఎంపీటీసీ కోల భోజన, రైతును కలిసి తగు న్యాయం చేసి ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం చేసే విధంగా చూస్తామన్నారు.

## రేపు హైదరాబాద్‌లో ధర్నా

నేరడిగొండ, ప్రభాతవార్త:



భారత రాజ్యాంగాన్ని బోధించాలి- భారత రాజ్యాంగ గ్రంథాన్ని పంచాలి అనే డిమాండ్‌తో ఈనెల 12న ఇందిరా పార్క్ హైదరాబాద్‌లో ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేయబోయే భారీ ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు సుద్దాల లక్ష్మణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సభ్యులు గంగయ్య, శ్రీకాంత్, శంకర్, రౌట్లా కార్తీకన, అంజయ్య, నరేష్, తెడ్డు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

**బిజేపి రాష్ట్ర నాయకురాలు జయశ్రీ**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లో అవగాహన కల్పిస్తు పార్టీ మరింత బలోపేతం చేయాలని సంయుక్త మోర్చా నాయకులు బిజేపి పార్టీ రాష్ట్ర నాయకురాలు జయశ్రీ సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలో మహాజన్ సంపర్క్ అభియన్ లో భాగంగా సంయుక్త మోర్చా నాయకులు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ తోమ్మిది సంవత్సరాలు కేంద్రంలో బిజేపి పాలనలో దేశంలోని ప్రజలందరికి ప్రవేశ పెట్టిన పథకాలను బిజేపి మోర్చాల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. అత్మ నిర్భణ్ లో భాగంగా మన దేశంలోనే వస్తువులను తయారు చేసే విధంగా ప్రోత్సహం అందించడం జరిగిందన్నారు. రక్షణ విభాగంలో 90శాతం వస్తువులను దిగుమతి చేసుకోవడం జరిగిందన్నారు. అత్మనిర్భణ్‌లో భాగంగా 46శాతం వస్తువులను తయారు చేసుకోవడం జరిగిందన్నారు. సబ్‌కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వస్, సబ్‌కా ప్రయాస్ వంటి నినాదంతో ముందుకు పోవడం జరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా ప్రచారం చేయడం జరుగుతుందని అన్నారు. జి 20 దేశాలకు అధినేతగా ప్రధాని మోడి అవకాశం వచ్చిందని అన్నారు. సిరిసిల్ల ఉన్నటువంటి టెక్స్‌టైల్స్ పార్కు ఎలాంటి అభివృద్ధి చేయాలేదని అన్నారు. టెక్స్‌టైల్స్ పార్కును అంతర్జాతీయ గుర్తింపు తీసుకవచ్చి అర్డులు తీసుకరాలేదని అన్నారు. సిరిసిల్ల పట్టణ అభివృద్ధి రాష్ట్ర నిదులతో అభివృద్ధి జరగలేదని అన్నారు. కేంద్ర నిదులతో అభివృద్ధి జరిగిందన్నారు. తెలంగాణ ఉత్సవాలు ఎ అభివృద్ధి జరిగిందని వేడుకలను నిర్వహించుకుంటున్నారని అన్నారు. రైతుల వడ్లు కొనగోలు చేయనందుక అని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడక పోవడం, మహిళలకు రక్షణ కల్పించనందుకు వేడుకోలు చేసుకోవడం అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు లగిశెట్టి శ్రీనివాస్, అడేపు రవీందర్, రెడ్డబొయిన గోపి, గౌడ వాసు, రాజిరెడ్డి, విష్ణు, కౌన్సిలర్ భాస్కర్, బర్కం లక్ష్మి, మహిళ మోర్చా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



జిల్లాలో ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-1 పరీక్షకు అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష నిర్వహణలో నిమిత్తం జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 9వేల 243 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. ఓ.ఎం.ఆర్.షీట్లో ఇన్విజిలేటర్‌తో పాటు అభ్యర్థి సంతకం తప్పనిసరిగా చేయాలని, ఓ.ఎం.ఆర్.షీట్లో తప్పిదం జరిగితే మార్పు చేయడం జరుగదని, హాల్‌టికెట్‌పై ఫోటో అతికించి గెజిటెడ్ అఇకారి సంతకం తీసుకోవాలని, అదనంగా మరొక ఫోటోపై గెజిటెడ్ అధికారి సంతకంతో పాటు ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో మొత్తం 3పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. పరీక్ష సమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ పరికరాలు, కాలిక్యులేటర్, చేతిగడియారాలు ఇతరాత్రా ఏవీ వెంట తీసుకురాకూడదని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పర్యవేక్షక అధికారులు, స్క్వాడ్ బృందాలు, ఇన్విజిలేటర్స్ సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేస్తాం

**- చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత లక్ష్మీనరసింహారావు**

చందుర్తి, ప్రభాతవార్త :



ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని, అందుకు తమ ఆసుపత్రి సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని పేద ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో శనివారం చందుర్తి మండలంలోని లింగంపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ చల్మెడ ఆనందరావు వైద్య విజ్ఞాన సంస్థ సేవా దృక్పథంతో గత 20 సంవత్సరాలుగా ఎన్నో వేల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసిందన్నారు. రొమ్ము క్యాన్సర్, గర్భసంచిలో గడ్డలు ఇలా ఎన్నో రకాలైన రుగ్మతలకు తాము సేవలు అందించామని తెలిపారు. మనిషి జీవితకాలం ఆనందంగా ఉండాలంటే అన్నింటికంటే ముఖ్యమైనది ఆరోగ్యమని అందుకే ప్రతి సామాన్యుని చెంతకే వెళ్లి ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. లింగంపేట గ్రామంలో 17 బీపీ, 8 దయాబెటిస్ రుగ్మతలు కలిగిన వ్యక్తులను కొత్తగా గుర్తించామని తెలిపారు. ప్రతిఒక వ్యక్తి ప్రతి సంవత్సరానికి ఒకసారి రక్త, మూత్ర పరీక్షలు చేసుకోవాలని దానివలన ఏమైనా ఆరోగ్య సమస్యలకు మొదట్లోనే చికిత్స అందించినట్లయితే శాశ్వత పరిష్కారం ఉండి జీవితతాంతం ఆరోగ్యంగా గడపవచ్చని అన్నారు. తాము చేస్తున్న సేవలను రాజకీయ కోణంలో చూడవద్దని కేవలం సామాజిక సేవా దృక్పథంతోనే చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించడమే స్వచ్ఛంద సంస్థల లక్ష్యమని, ప్రజలు స్వచ్ఛంద సంస్థల సేవలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. వైద్య వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేయడం తనకు ఆ దేవుడు కల్పించిన అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. తీవ్రమైన వ్యాధితో బాధపడుతున్నవంటి వారికి ఉచిత ఆపరేషన్లు, మందులు అందించి తమ సొంత ఖర్చుతో ఇంటి దగ్గర దింపుతామని తెలిపారు. ప్రతిఒక్కరికి సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే దాదాపు 30 కోట్ల రూపాయలు వెచ్చించి తమ ఆసుపత్రిలో అధునాతనమైన పరికరాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దప్పుల లక్ష్మి, ఉపసర్పంచ్ ముకుందరావు, ఎంపిటిసి పెగ్గర్ల రమేష్‌రావు, వైస్ ఎంపీపీ అబ్రహం, సనుగుల ఫ్యాక్స్ చైర్మన్ కిషన్‌రావు, ఫ్యాక్స్ డైరెక్టర్ కేసిరెడ్డి నర్సారెడ్డి, రుద్రంగి మాజీ సర్పంచ్ మాడిశెట్టి ఆనందం, చార్వాక ఫౌండేషన్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్, ఎల్లయ్య, గోపాల్ పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# పతీ ఒక్కరూ చేనేత హస్తకళను ప్రోత్సహించండి

**చేనేత హస్తకళ హ్యాండ్‌లూమ్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మెన్ ఈశ్వర్**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



ప్రతీ ఒక్కరూ చేనేత హస్తకళను ప్రోత్సహించాలని నిర్మల్ మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని ఇంద్రనగర్‌లో గల ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో నూతనంగా ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ హ్యాండ్‌లూమ్, హ్యాండ్ క్రాఫ్టను శనివారం మున్సిపల్ చైర్మెన్ గండ్రత్ ఈశ్వర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో చేతితో తయారుచేయబడినవి ఒకే దగ్గర పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు. పలు రకాల చేనేత వస్త్రాలను చేతితో తయారుచేయబడిన వస్తువులను పరిశీలించారు. అనంతరం చేనేత హస్తకళ సంస్థవారు మున్సిపల్ చైర్మెన్ శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అడప పోశెట్టి, కో ఆప్షన్ సల్మాన్, జాఫర్, తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు

తంగళపల్లి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి పడగల మానస అధ్యక్షతన తెలంగాణ సుపరిపాలన దినోత్సవ వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నాఉరు. పేద ప్రజల కోసం దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. జిల్లా ఏర్పాటులో భాగంగా కొత్తగా ఏర్పాటైన తంగళపల్లి మండలం మంత్రి కేటిఆర్ చొరవతో అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడి, జిల్లాలు ఏర్పాటైన తర్వాత పరిపాలన చాలా సులభతరమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో లచ్చాలు, తహసీల్దార్ సదానందం, మండల సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీతో రాజమార్గం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



కక్షి దారులు కేసులను రాజీ చేసుకునే వారికి లోక్ అదలత్‌లో అవకాశం ఉంటుందని జిల్లా జడ్జి ప్రేమలత అన్నారు. శనివారం కోర్టు అవరణలో జాతీయ లోక్ అదలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ చిన్న తగదాలతో సమయన్ని వృద చేసుకొకుండా రాజీయే రాజమార్గం అన్నారు. బ్యాంకులు, బిఎస్ఎన్‌లు ప్రభుత్వ సంస్థల బకాయిలను సెటిల్మెంట్ చేయడం జరిగిందన్నారు. చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కల్గియిండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ్య, జూనియర్ సివిల్ జడ్జి హిమబిందు, చింతోజు భాస్కర్, లక్ష్మణ్, అనిల్ కుమర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఫించన్ పెంపు ప్రకటనపై హర్షం

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని మండేపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌ల చిత్రపటాలకు శనివారం దివ్యాంగులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులను ముఖ్యమంత్రి కేసీఆర్ పెన్షన్‌లో రూ.వెయ్యి పెంచుతూ ప్రకటన చేసినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు రుణపడి ఉంటామని దివ్యాంగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు గొడిసెల రామకిష్టయ్య, గాదగోని మొండయ్య, పెద్ది శంకరయ్య, శ్రీనివాస్, మసూరి కుంటయ్య, బండి సత్తయ్య, సర్పంచ్ గణప శివజ్యోతి, ఎంపిటిసి బుస్స స్వప్న లింగం, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, గ్రామశాఖ అధ్యక్షులు నక్క రవి, బిఆర్ఎస్ నాయకులు బుస్స లింగం, ఆసాని ప్రతాప్‌రెడ్డి, గుర్రం కిషన్‌గౌడ్, రాగిపెల్లి కిష్టారెడ్డి, కడారి శ్రీను, లింగంపెల్లి రాజు, పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కులేదు

*సారంగాపూర్, ప్రభాతవార్త :*

సారంగాపూర్ మండలం మలక్‌చించోలి ఎక్స్ రోడ్డు బీడీ ఫ్యాక్టరీ ముందు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల దీక్ష దివస్ నిర్వహించి నిరసన తెలిపిన సీపీఎం ఎంఎల్ పజ్రాపంథా నాయకులు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కేసీఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఆ హక్కు లేదని సీపీఎంఎల్ ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కె.రాజన్న అన్నారు. సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర ఏడవ మహాసభల పిలుపు మేరకు శనివారం రోజు సారంగాపూర్ మండలం మల్ చించోలి ఎక్స్ రోడ్డు బీడీ ఫ్యాక్టరీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కె. రాజన్న మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేసిందని, నిరుద్యోగాన్ని పెంచిందని ఐదు



లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని డబుల్‌బెడ్‌రూమ్ ఇవ్వడంలో కేసీఆర్ మోసం చేశాడని, రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉన్నాడని, అర్హులైనటువంటి వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడంలో విఫలమయ్యాడని, నిరుద్యోగుల అందరికీ జీవన భృతి అందించడంలో విఫలమ య్యాడని ప్రతీ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరిస్తానని హామీనిచ్చి నేటికి అమలు చేయలేదని, హీమల ప్రభుత్వంగా మారిందని, నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగిందని రాష్ట్ర సాధన ఉద్యమంలో సబ్బండ వర్గాలు పాల్గొన్నాయని, తెలంగాణ వచ్చిన తర్వాత కష్టాలు కన్నీళ్లు ప్రజలకు మిగిలాయని రాజ బోగాలు కేసీఆర్ కుటుంబానికి మిగి లాయని, అందినదంత తెలంగాణ సంపద దోచు కున్నారని, బంగారు తెలంగాణ ఏమో కానీ కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిందని అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్నివర్గాల ప్రజల్ని కోరారు. దీక్ష దివస్ సందర్భంగా ఈనెల 12వ తేదిన నిర్మల్ జిల్లా కేంద్రంలో దీక్ష దివస్‌ను నిర్వహిస్తున్నామని, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పివోడబ్ల్యు జిల్లా కార్యదర్శి కె.లక్ష్మి, ముత్తవ్వ, బంతి రమేష్, మచ్చేందర్, సాయన్న, శోభన్, లక్ష్మి, రమణ, పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ
# దరఖాస్తు చేసుకోవాలి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సహాయాన్ని అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం తలమడుగు మండల అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్



అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ సంక్షమ్ర సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బీసీ కులవృత్తులు, చేతివృత్తుల వారికి అందిస్తున్న ఆర్థిక సహాయానికి అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. రుణాల దరఖాస్తులకు ప్రభుత్వం గడువును పెంచాలని కోరారు. బీసీ కుల వృత్తులు కాకుండా బీసీలో ఉన్న వివిధ కులాల్లో గల నిరుపేదలకు కార్పొరేషన్ ద్వారా రుణాలు ప్రభుత్వం అందించాలన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వెంకన్న, తలమడుగు గ్రామ కమిటీ అధ్యక్షులు అసం రవీందర్, మండల నాయకులు గాజుల సాంబశివ్, మాదూరి రమాకాంత్; శ్రీకాంత్, ప్రవీణ్, యాదగిరి, వినోద్, శశికాంత్, ఊశన్న, నరేష్, శ్రీనివాస్, గ్రామాల బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నీటి కోసం వానరం
# పడుతున్న కష్టాలు

*కౌటాల, ప్రభాతవార్త :*



ఎండలు దంచి కొడు తున్నాయి. ఎన్నడూ లేని విధంగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. పెరుగుతున్న ఎండలతో ప్రజలు అల్లాడి పోతున్నారు. కూలర్,ఏసీ లాంటి లేకుండా ఇళ్లలో ఉండలేకపోతున్నారు. నగరాలతో పాటు గ్రామాల్లో కూడా ఇదే కనిపిస్తోంది. సాధారణంగా మనకు దాహం వేస్తే నీల్లు తాగుతాం.. కానీ ఒక్కసారి మూగజీవాల గురించి అలోచించండి. వాటికి నీరు కనిపిస్తే తాగుతాయి. ఎండ తీవ్రతను తట్టుకోలేక మూగ జీవాలు అల్లాడుతున్నాయి. అయితే కౌటాల వానరం పడుతున్న కష్టాలు ప్రజల హృదయాలను గెలుచుకుంటోంది. ఇలాంటి పరిసిన్తఉల్లో నిర్మానుష్య ప్రాంతంలో ప్రాంతాల్లో జంతువుల కోసం వీలైతే నీటి తొట్టలను ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# మార్లవాయి గ్రామాన్ని సందర్శించిన ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ, నిర్మల్ కలెక్టర్

*ఉట్నూర్, ప్రభాతవార్త:*

మార్లవాయి గ్రామంలో జరుగుతున్న కాటేజ్, గుస్సాడీ, శిక్షణ కేంద్రం, హైమన్ డార్ఫ్ భవన్, గ్రామంలో జరుగుతున్న వివిధ పనులను శనివారం ఉట్నూర్ ఐటీడీఏ ఇన్‌చార్జి పీఓ, నిర్మల్ కలెక్టర్ వరుణ్‌రెడ్డి పరిశీలించారు.



ఈసందర్భంగా పద్మశ్రీ కనక రాజు గుస్సాడీ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిశారు. మంచం పైన కూర్చొని టీ తాగుతూ వివిధ గ్రామ అభివృద్ధిపైన ముచ్చటిస్తూ సమస్యల వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్రి ధర్మేందర్, ఉట్నూర్ ఏఈ శివప్రసాద్ జేఎల్ ఇందల్, గ్రామ పటేల్ ఆత్రం భగవంత్ పాల్గొన్నారు.

## కొత్త కలెక్టరేట్ భవనంలో నేడు
# జిల్లాస్థాయి కవి సమ్మేళనం

*నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి ఉత్సవాల్లో బాగంగా తెలంగాణ సాహిత్య దినోత్సవంను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు నేడు జిల్లాస్థాయి కవిసమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎ.రవీంధర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నూతన కలెక్టరేట్ భవనంలో ఉదయం 9 గంటలకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ జిల్లాస్థాయి కవి సమ్మేళనంలో తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ సాధించిన ప్రగతి అనే అంశంపై తెలుగు, ఉర్దూ కవులు, కవితాగానం చేసి అలరించనున్నారన్నారని తెలిపారు. ముందుగా నిర్మల్‌లో ప్రతిష్ఠించిన కవయిత్రి మొల్ల, ప్రాముఖ సాహితీవేత్త మడిపెల్లి భద్రయ్యల విగ్రహాలకు పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం ఆ తర్వాత నూతన కలెక్టరేట్ సముదాయ భవనంలో జిల్లాస్థాయి కవి సమ్మేళనం ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ తెలంగాణ సాహిత్య దినోత్సవానికి కవులు, సాహితీవేత్తలు, ప్రముఖులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## లోక్ అదాలత్‌తో
# 462 కేసులు పరిష్కారం

*సిర్పూర్(టి), ప్రభాతవార్త :*

శనివారం రోజునలో జాతీయ లోక్‌అదాలత్ 462 కేసులు పరిష్కారమైనట్లు సివిల్ కోర్ట్ న్యాయమూర్తి పి. రవి పేర్కొన్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ కక్షిదారులు కేసుల పరిష్కారం కొరకు రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలో గల పోలీస్‌స్టేషన్‌లో గల పాత కేసులు జాతీయ శాపం లోక్‌అదాలత్‌లో కేసులు పరిష్కారం అయినట్లు తెలిపారు. న్యావాదులు కిషోర్‌బాబు, గంట కళ్యాణ్, గణపతి పాల్గొన్నారు.

# రాజీమార్గామే రాజమార్గం

### -బెల్లంపల్లి లోక్ అదాలత్‌లో 645 కేసులు పరిష్కారం
### -జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ జానమంచి

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*




రాజీమార్గమే రాజమార్గమని బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ జానమంచి అన్నారు. జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా మండల న్యాయ సేవా సంస్థ, బార్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో శనివారం కోర్టు హాలులో నిర్వహించిన మేగా లోక్ అదాలత్ సందర్భంగా 645 కేసులు అక్కడికక్కడే పరిష్కరించినట్లు న్యాయ మూర్తి మీడియా సమావేశంలో తెలియజేశారు. కేసులో ఇరువర్గాలు రాజీకుదుర్చుకోవడం ద్వారా ఎలాంటి వైషమ్యాలు ఉండవన్నారు. రాజీ ద్వారానే రాజమార్గం ఏర్పడుతుందన్నారు. కేసుల పరిష్కారానికి బార్ అసోసియేషన్ కక్షీ దారులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం ఎంతో కృషి చేశారని న్యాయమూర్తి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొట్టె అజయ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిప్ప మనోహర్, సీనియర్ న్యాయవాది గోపి, కిషన్ సింగ్ ఠాకూర్, న్యా వాదులు గోలి శ్రీనివాస్, నల్లు సంగీత, సౌమ్య, కనకం రాజేష్, సబ్బని సాయి కుమార్, గజం అనీల్, ఎం.డి జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సబ్ డివిజన్ పోలీస్
# ఆధ్వర్యంలో సోమవారం 2కే రన్

### -2కే రన్ కార్యక్రమం విజయవంతం చేయాలి
### -బెల్లంపల్లి ఏసిపి సదయ్య

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జూన్ 12 తేదీ రోజున బెల్లంపల్లి డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో తెలంగాణ 2కే రన్ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ 2కే రన్‌ను బెల్లంపల్లి దుర్గం చిన్నయ్య జెండా ఊపి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, మంచిర్యాల డిసిపి, సింగరేణి జియం పాల్గొంటారని, సింగరేణి గ్రౌండ్ 1లో ఉదయం 6గంటలకు 2కే ఎమ్ రన్ ప్రారంభమై ఏఎంసి గ్రౌండ్ 2లో పూర్తి అవుతుందని, 2కే రన్‌లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని, బెల్లంపల్లి నియోజకవర్గంలోని ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, అందరూ పెద్దసంఖ్యలో 2కే రన్‌లో పాల్గొని విజయవంతం చేయగలరని బెల్లంపల్లి ఏసిపి సదయ్య కోరారు.

# బెల్లంపల్లి 100 పడకల ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే చిన్నయ్య

*బెల్లంపల్లి, ప్రభాతవార్త*



బెల్లంపల్లి ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలోని వసతులను పరిశీలించి రోగులతో మాట్లాడి వస తులపై బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగుల వైద్యం విష యంలో నిర్లక్ష్యంగా ఉండకుండా మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్, ఇతర ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకుడు మౌనిక, వైద్యాధికారి, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.